## గంజాయి పట్టివేత .. నలుగురు యువకులు అరెస్టు



మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాత సూర్య,ఆగష్టు 13:
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గంజాయి వినియోగం, అక్రమ రవాణా పై పోలీసులు దాడి చేసి నలుగురు యువకులను అరెస్టు చేశారు. ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం %-% పక్కా సమాచారం మేరకు పోలీసులు బైపాస్ రోడ్డులో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు యువకులను ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద 500 గ్రాముల గంజాయి లభించింది. అరెస్టయిన వారు మంచిర్యాలకు చెందిన రణధీర్, పవన్ కళ్యాణ్, ఆవు నూరి సన్నీ, గూడెళ్ల సాయికుమార్‌గా గుర్తించారు.పోలీసులు చెప్పిన ప్రకారం, ఈ కేసులో మరో యువకుడు బాచి పూరీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గంజాయి కేసులో నిందితులపై సంబంధిత చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు.పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం లేదా వినియోగం గురించి ఎవరైనా సమాచారం తెలుసుకుంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## సెయింట్ మేరీస్ పాఠశాల వద్ద కాలువకు వరద నీరు, విద్యార్థులకు ఇబ్బందులు



మంచిర్యాల జిల్లా, ఆగష్టు 13 నేటి ప్రభాత సూర్య,
బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఏరియా సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల సమీపంలోని మురికి కాలువలో భారీగా వరద నీరు చేరి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. మంగళవారం రాత్రి నుండి నిరంతరాయంగా కురుస్తున్న వర్షం కారణంగా కాలువ పొంగిపొర్లి, చుట్టుపక్కల వీధులు జలమయమయ్యాయి.ఈ పరిస్థితే పాఠశాలకు వచ్చి వెళ్లే విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కోవడానికి దారి తీసింది. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను చేతబట్టి లేదా భుజాన ఎక్కించి పాఠశాలకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. నీటిలో మట్టి, చెత్త మరియు దుర్వాసన వ్యాపించడం వల్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.స్థితి తీవ్రతను గమనించిన మున్సిపల్ అధికారులు, అత్యవసరంగా జేసీబీ సహాయంతో కాలువలో నిల్వైన నీటిని తరలించే చర్యలు చేపట్టారు. అధికారులు స్థానికులను జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని చోట నీటిలో వెళ్లకుండా ఉండాలని సూచించారు.ప్రజలు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు డ్రెయినేజ్ వ్యవస్థను మెరుగుపర్చాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. గతంలో కూడా భారీ వర్షాల సమయంలో ఇదే ప్రాంతంలో నీటిమునిగే పరిస్థితులు ఎదురైనట్లు స్థానికులు గుర్తు చేశారు.

## వరదలో గర్భిణీ ప్రాణరక్షణ - తాండూర్ పోలీసులు సాహసోపేత చర్య



మంచిర్యాల, ఆగష్టు 13నేటి ప్రభాత సూర్య,
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో అనేక వాగులు, కల్వర్టులు పొంగిపొర్లుతున్నాయి. నర్సాపూర్ వద్ద ఉన్న కల్వర్టుపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో బుధవారం ఉదయం నుండి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ పరిస్థితుల్లో గ్రామానికి చెందిన యమునా అనే గర్భిణీ సడెన్‌గా అస్వస్థతకు గురైంది. సమయానికి ఆసుపత్రికి తీసుకెళ్లకపోతే ప్రమాదమని గ్రహించిన కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న తాండూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, గ్రామస్తుల సహకారంతో గర్భిణీని భుజాలపై మోసుకుంటూ వరద నీటిని దాటించారు.తర్వాత 108 అంబులెన్స్ సాయంతో యమునాను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం సక్రమంగా ఉందని వైద్యులు తెలిపారు.ప్రజల ప్రాణాలను రక్షించడం తమ ధర్మమని తాండూర్ పోలీసులు పేర్కొన్నారు. వరద సమయంలో ప్రాణాల రిస్క్ తీసుకుని ఈ రక్షణ చర్యను చేపట్టిన పోలీసుల సేవను స్థానికులు అభినందించారు.

## ముత్తాపూర్ గ్రామాన్ని ముంచెత్తిన వరదలు .. ఆందోళనలో ప్రజలు

మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య,ఆగష్టు 13:
కన్నెపల్లి మండలం ముత్తాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం గ్రామాన్ని అల్లకల్లోలం చేసింది. గంటల తరబడి కురిసిన వర్షం కారణంగా గ్రామం మొత్తం వరద ముంపుకు గురైంది. ప్రధాన రహదారులు, వీధులు జలమయమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మెయిన్ రోడ్డే చెరువులా మారి, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
కొన్ని ఇళ్లలోకి వరద నీరు చేరడంతో గోడలు దెబ్బతిన్నాయి. తక్కువ స్థాయి ప్రాంతాల్లో నివసించే కుటుంబాలు రాత్రంతా భయాందోళనలో గడిపాయి. సరైన డ్రైనేజీ వ్యవ స్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు ఊరంతా నిలిచిపోవడం ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. అదే విధంగా, పరిసరాల్లోని పత్తి పొలాలు నీటమునిగి పోవడంతో రైతులు భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొం టున్నారు. పంటలు పాడైపోతాయనే ఆందోళన రైతుల్లో నెల కొంది. స్థానికులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇలాంటి



సమస్యలు ఎదురవుతున్న ప్పటికీ శాశ్వత పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరద ముప్పు నుంచి గ్రామాన్ని రక్షించేందుకు శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి - ఐఎఫ్టియు డిమాండ్



మంచిర్యాల జిల్లానేటి ప్రభాతా సూర్య. ఆగష్టు. 13:
ప్రీ-మెట్రిక్ %ఽ పోస్ట్-మెట్రిక్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ కు గత ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) డిమాండ్ చేసింది.
ఈ నేపథ్యంలో, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బృందం బుధవారం రోజున హైదరాబాద్‌లోని దామోదర సాంజీవయ్య సంక్షేమ భవన్ (డిస్ స్) వద్ద, ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ కమిషనర్ క్షితిజ్ ఐఏఎస్ మరియు డిప్యూటీ డైరెక్టర్ ఉషారాణిలకు మెమొరాండం సమర్పించింది.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు డి. బ్రహ్మానందం మాట్లాడుతూ. "మంచిర్యాల జిల్లాలోని ప్రీ %ఽ% పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్స్‌కు ప్రభుత్వం గత ఏడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. హెడ్ ఆఫ్ అకౌంట్ సమస్యను వెంటనే పరిష్కరించి, పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి" అని డిమాండ్ చేశారు.ఆయన ఇంకా పేర్కొన్నారు. "ఏడు నెలలుగా జీతాలు లేకుండా కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాల బిల్లు, ఇల్లు అద్దె, కరెంటు, పిల్లల చదువు, హాస్పిటల్ ఖర్చులు%ౌ% ఇవన్నీ తట్టుకోలేక అప్పుల పాలవుతున్నారు. అధికారులు కనీసం కనికరం లేకుండా పని చేయిస్తున్నారు. ఇది కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు, అవసరమైతే సమ్మె కూడా చేపడతాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సంపత్, రాజేష్, సంజయ్, రాజేశ్వరి, మల్లేశ్వరి, సునీత, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసుల ఐక్య ప్రతిజ్ఞ



మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య, ఆగష్టు. 13:
రామగుండం కమిషనరేట్ పరిధిలో బుధవారం మాదకద్రవ్యాల నిరోధకతకు సంబంధించిన సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంకల్పం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "నాషా ముక్త్ భారత్ అభియాన్ %-% 2025" లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వయంగా కార్యక్రమానికి నాయకత్వం వహిస్తూ, పోలీసులు, సిబ్బంది అందరినీ మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. "డ్రగ్స్ అనే మహమ్మారి సమాజాన్ని నాశనం చేస్తోంది. ప్రతి ఒక్కరూ అవగాహన పెంచి, మాదకద్రవ్యాల వాడకాన్ని పూర్తిగా నిరోధించడంలో భాగస్వాములు కావాలి" అని ఆయన స్పష్టం చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు, "మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఇతరులను కూడా దూరంగా ఉంచుతాం" అనే ప్రతిజ్ఞను ఘనంగా చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం రాబోయే రోజుల్లో విద్యాసంస్థలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## మత్తడి దాటలేక పెళ్ళికొడుకు పాట్లు

### పెళ్ళికొడుకుని మోసుకెళ్లిన బంధువులు...





కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:
మండల కేంద్రం గన్నేరువరం ఊర చెరువు మత్తడి ప్రవాహం ఎక్కువై రాకపోకలు నిలిచిపోవడంతో మండల కేంద్రంలో పెళ్లికి చేరుకోవలసిన పెళ్ళికొడుకు వాహనం వరద ఉధృత మూలంగా రాకపోకలు నిలిపివేయడం మూలంగా విధి లేని పరిస్థితిలో బంధువులు పెళ్ళికొడుకును భుజాలపై మోసుకుంటూ అవతలి ఒడ్డుకు చేర్చి మరో వాహనంలో తీసుకొని వెళ్లారు. లో లెవెల్ కల్వర్టు సమస్యతో గన్నేరువరం మండల ప్రజలు ప్రతి సంవత్సరం ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## వైభవంగా హర్ ఘర్ తిరంగా యాత్ర



కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:
మండల కేంద్రం గన్నేరువరంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 100 మీటర్ల జాతీయ జెండాను మహిళలు, యువకులు, బిజెపి శ్రేణులు మండల కేంద్రంలో పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జాతీయ జెండా యొక్క ఆవశ్యకత ను, స్వాతంత్ర దినోత్సవం గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుల్లెల రాము, విలసాగరం రామచంద్రం, ఏలేటి చంద్రారెడ్డి, అటికం రామచంద్రం అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# సిఐటియులో చేరికలతో యూనియన్ బలోపేతం

మంచిర్యాల జిల్లా, ఆగష్టు 13 నేటి ప్రభాత సూర్య,
రామకృష్ణాపూర్ సిహెచ్పి లో సింగరేణి కార్మిక సంఘం సిఐటియు శక్తి మరింతగా పెరిగింది. పిట్ సెక్రటరీ అయిందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, గుజ్జ సతీష్, సిహెచ్. రుక్మయ్య, సత్యనారాయణలను రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి పార్టీ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల లాభాల ప్రకటనలో యాజమాన్యం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని విమర్శించారు.గతంలో ఆడిట్ పూర్తయిన వెంటనే బోర్డు సమావేశం తర్వాత లాభనష్టాలను వెల్లడించేవారని, ఈసారి అయితే అనవసరంగా వాయిదా వేస్తున్నారని చెప్పారు.
గెలిచిన సంఘం యాజమాన్యాన్ని ప్రశ్నించకుండా కాలం గడపడం సరైంది కాదని, వెంటనే లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.అలాగే, సొంతింటి కలను నెరవేర్చకముందే పలువురు కార్మికులు రిటైర్ అవుతున్నారని, గృహ నిర్మాణ పథకం అమలు చేస్తే యాజమాన్యానికే లాభం చేకూరుతుందని వివరించారు. యాజమాన్యం గెలిచిన సంఘాల మాట వినకపోతే అన్ని యూనియన్లు కలసి పోరాటానికి దిగాల్సి ఉంటుందని హెచ్చరించారు. తుమ్మల



రాజారెడ్డి గెలిచిన సంఘంపై విమర్శలు చేస్తూ ు "కమిటీల ఏర్పాటు, నిర్ణయాల అమలులో కాలం గడుపుతున్నారు. కానీ ప్రతిపక్ష సంఘం మాత్రం నిరంతరం ప్రభుత్వానికి, యాజమాన్యానికి వినతి పత్రాలు ఇస్తూనే ఉంది. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదు" అన్నారు."ఎర్రజెండా యూనియన్‌గా కార్మికుల పక్షాన అన్ని సమస్యల పరిష్కారం కోసం పోరాడతాము" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు, కార్యదర్శులు ఎస్. వెంకటస్వామి, అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వద్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, జోరుక వెంకటేష్, సంకే వెంకటేష్, లింగాల రమేష్, బద్రి ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ కుమార్**

**విద్యార్థులతో భారీ ర్యాలీ**

**దేశ ప్రజలందరూ దేశభక్తితో మెలగాలి**



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 13):
దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు యాచారం మండల కేంద్రంలో స్వాతంత్ర వారోత్సవాలను బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ నాయక్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గోరిగే బీరప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది విద్యార్థులతో తిరంగా భారీ ర్యాలీని నిర్వహించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... దేశంలో ప్రతి భారతీయుడు జాతీయ భావాలతో ఉండాలని అన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ త్రివిధ దళాల సేవను గుర్తించాలని అన్నారు. ఈ ర్యాలీలో జాతీయ జెండాలు ఎగిరేస్తూ, దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, జాతీయ సమైక్యత, సమగ్రతను స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగీ కార్ రమేష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్, పగుడాల శ్రీశైలం, మాజీ సర్పంచ్ రాయి కంటి విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ నరేష్, మాదం జంగయ్య, పత్తి రాజు, గౌర లక్ష్మణ్, కొండపురం నాగరాజ్, సంఘం శ్రీనాథ్, నాయిని పాండురంగారెడ్డి, నారీమల్ల రమేష్, వంగూరు సాయి, పల్లపు రవీందర్, బూర సందీప్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటుకు - వృత్తి నైపుణ్య పరీక్ష



షాబాద్: నేటి ప్రభాత సూర్య ఆగస్టు 13
షాబాద్ మండలం సర్దార్ నగర్ గ్రామంలో నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు కోసం ఆ గ్రామ ముదిరాజులు ఐక్యంగా ముందుకు వచ్చి కొత్త మస్త్య పారిశ్రామిక సహకార సంఘమును ఏర్పాటు కోసం జిల్లా మత్స్య శాఖ అధికారి పూర్ణిమ మేడం గారిని కలవడం జరిగింది. జిల్లా మత్స్య శాఖ అధికారి పూర్ణిమ గారి ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య పరీక్షను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్టర్ ప్రవీణ్ కుమార్ గారు, జిల్లా మత్స్య శాఖ సిబ్బంది బైరమోని సతీష్ ముదిరాజ్, షాబాద్ మండల ముదిరాజ్ ముదిరాజ్ అధ్యక్షుడు నానాజీపురం లింగం, పాలమాకుల మాసయ్య ,పద్మ విజయకుమార్, కొత్తూరు రాజు ,సర్దార్ నగర్ గ్రామ చీఫ్ ప్రమోటర్ మోర్పు రాజు, యాదయ్య ,మర్పల్లి బాలరాజ్ ,బండారి బాలరాజ్ ,మర్పల్లి చెన్నయ్య ,గడ్డమీద శంకర్ ,మర్పల్లి పవన్ ,గడ్డమీద నరేష్, సురేష్ మర్పల్లి ప్రవీణ్, కాకునూరు సందీప్ , మర్పల్లి విష్ణు, గడ్డమీది యాదయ్య ,మర్పల్లి చందు, బేగరి యాదయ్య పాల్గొన్నారు.

## గుండాల జలపాతం ఉప్పొంగి పర్యాటకులను అలరిస్తూ అధికారులు అప్రమత్తం



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, ఆగస్టు 13:నేటి ప్రభాత సూర్య,
తిర్యాని మండల పరిధిలోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ గుండాల జలపాతం ఇటీవల కురుస్తున్న అతి భారీ వర్షాలతో నిండుకుండలా ఉప్పొంగిపోతోంది. మంగళవారం రాత్రి నుంచి నిరంతరంగా కురుస్తున్న వర్షాల కారణంగా జలపాతం ప్రవాహం మరింత వేగవంతమై, అందాలు రెట్టింపయ్యాయి. సహజసిద్ధమైన అరణ్య వాతావరణం, జలపాతం గర్జనతో కలిసిన చల్లని గాలి పర్యాటకుల మనసులను దోచేస్తోంది.అయితే, గుండాల జలపాతం వద్ద ప్రస్తుతం నీటి మోత అధికంగా ఉండటంతో ప్రమాదం అవకాశం ఎక్కువగా ఉందని రెవెన్యూ, అటవీ శాఖ, పోలీసు అధికారులు హెచ్చరించారు. పర్యాటకులు, స్థానికులు భద్రతా కారణాల వల్ల జలపాతం అంచు వద్దకు చేరకూడదని, నిర్దేశించిన పరిమితుల లోపల నుంచే అందాలను వీక్షించాలని సూచించారు.స్థానిక గ్రామస్తులు చెబుతున్నట్లుగా, గత కొన్ని సంవత్సరాల్లో ఈ స్థాయిలో ప్రవాహం చాలా అరుదుగా కనిపించిందని, ప్రస్తుత దృశ్యం నిజంగా అద్భుతమని పేర్కొన్నారు. జలపాతం చుట్టుపక్కల రహదారులపై వర్షం కారణంగా జారుడు పరిస్థితులు ఏర్పడినందున, ప్రయాణం జాగ్రత్తగా చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ప్రకృతి సోయగాలను ఆస్వాదించే పర్యాటకులకి ఇది ఓ అరుదైన అవకాశం అయినప్పటికీ, భద్రతను మించిపోయే రీతిలో సాహసాలు చేయరాదని అధికారులు పునరుద్ఘాటిస్తున్నారు.

## డ్వాక్రా మహిళలకు న్యాయం చేస్తాం

**- యాచారం ఏపిఎం ఏ రవీందర్**

**- చౌదర్పల్లి వి బి కే పై చర్యలు తీసుకుంటాం**

**- డ్వాక్రా మహిళల సమావేశాలు నిర్వహించి, ఎంక్వయిరీ చేస్తాం**



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 13):
రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, చౌదర్పల్లి లో ఫోర్జరీ సంతకాలతో రెండు కోట్లు స్వాహా చేసినట్లు డ్వాక్రా సంఘాల గ్రూపు సభ్యులు ద్వారా వివిధ దిన పత్రిక లో వచ్చిన వార్త సంచలనంగా మారింది. బుధవారం యాచారం ఏపిఎం ఏ రవీందర్ స్పందించారు. నేటి ప్రభాత దినపత్రిక సూర్యతో మాట్లాడారు. సుమారు 3 రోజుల క్రితం ఇబ్రహీంపట్నం నుండి బదిలీలో భాగంగా యాచారం ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్నాను. మంగళవారం చౌదర్పల్లి డ్వాక్రా మహిళా సంఘ సభ్యులు ఫోర్జరీ సంతకాలతో రెండు కోట్లు ఆ గ్రామ వివికె గడల వరలక్ష్మి బ్యాంకులో డ్రా చేసినట్లు తెలిసింది. మా సిబ్బంది సీసీలతో, బ్యాంక్ మేనేజర్ సహకారంతో డ్వాక్రా మహిళల సమావేశాలు ఏర్పాటు చేసిన తర్వాత, వారి అభిప్రాయాలు తెలుసుకొని, వివికే పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంక్వైరీలో ఎన్ని డబ్బులు తేలిన, న్యాయం జరిగేటట్టు చూస్తామని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు లోన్లు, ఎంతటి వారైనా ఫోర్జరీల సంతకాలతో మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంక్వయిరీ చేయనిది వి బి కే పై చర్యలు తీసుకోలేమని చెప్పారు. వారం రోజులు లోపే సమస్యని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. మహిళా సంఘాలు ఎవరు బాధపడొద్దు, భయపడాల్సిన అవసరం లేదు, రికవర్ అనేది తప్పకుండా ఉంటుందని తెలియజేశారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి




రంగారెడ్డి -నేటి ప్రభాతసూర్య:
మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర రెడ్డి అధ్యక్షతన మిషన్ పరివర్తన సామూహిక ప్రతిజ్ఞ కార్యకలాపం నషా ముక్త్ భారత్ అభియాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాలు సేవిస్తే కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు సామాజిక మాధ్యమాలతో పాటు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను విని యోగించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం య్నెక్క దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు అందరూ డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలని, తమ పరిసరాల్లో, కాలేజీల్లో, పాఠశాలల్లో మత్తు పదార్థాల వాడకం గురించి పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత య్నెక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత తమ వంతు భాధ్యత నిర్వహించాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినవుతానని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పోస్ట్ ఆఫీస్ సేవలు

ఇబ్రహీంపట్నం - నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జ్ (ఆగస్టు 13)
ఇబ్రహీంపట్నం పరిధిలోని మంగళపల్లి బి ఎస్ ఆర్ బంకెట్ హాల్ లో పోస్టల్ డిపార్ట్మెంట్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి "డాక్ చౌపాల్ బ్రింగింగ్ గవర్నమెంట్ టు యువర్ డోర్ స్టెప్" అనే కాన్సెప్ట్ తో బుధవారం నిర్వహించినటువంటి కార్యక్రమంలో ఇండియా పోస్ట్ డైరెక్టర్ జనరల్ జితేంద్ర గుప్త, తెలంగాణ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ టీవీఎస్ రెడ్డి, పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీమతి విశాలాక్షి, హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డివిజన్ ఎస్ ఎస్ పి ఓ ఎస్ జి. హైమావతి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసారు. మంగల్ పల్లి పరిధిలోని గ్రామ ప్రజలకు, సౌత్ ఈస్ట్ డివిజన్ లోని పోస్టల్ డిపార్ట్మెంట్ గ్రామీణ ప్రాంత ఉద్యోగస్తులకు పోస్ట్ ఆఫీస్ యొక్క సేవల ఆవశ్యకతను తెలియపరుస్తూ, నేటి ఆధునిక యుగం లో కూడా పోస్ట్ ఆఫీస్ సేవలు ఎప్పటికప్పటికి రూపాంతరం చెందుతూ ప్రజలకు అనుగుణంగా లెటర్స్, స్పీడ్ పోస్ట్, పార్సెల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ వివిధ రకాల సేవల తో పాటు సెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంట్ నుండి వచ్చే అన్నీ రకాల బెనిఫిట్స్ ప్రజలకు నేరుగా పోస్ట్ ఆఫీస్ ఖాతా ద్వారానే చెల్లించడం జరుగుతుందన్నారు.అలాగే ప్రజలలోకి పోస్టల్ సేవలను మరింత విస్తృతంగా తీసుకెళ్ళాలంటూ పోస్టల్ ఉద్యోగస్తులలో ఉత్తేజాన్ని నింపుతూ ఈ కార్యక్రమం ఆసాంతం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులతో పాటు హైదరాబాద్ సౌత్ సబ్ డివిజన్ ఏ.ఎస్.పి సుధాకర్, ఈస్ట్ సబ్ డివిజన్ ఐపి నర్సింహా రెడ్డి, పోస్టల్ ఎంప్లాయిస్, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా ఉప్పల్ భాస్కర్ జన్మదిన వేడుకలు



యాచారం నేటి ప్రభాత సూర్య( ఆగస్టు 13):
కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్ భాస్కర్ యాచారం మండల కేంద్రంలో తన స్వహగృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి, ఆయనకు శాల్వాతో సత్కరించి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భవిష్యత్తులో స్థానిక ఎన్నికల్లో యాచారం గ్రామపంచాయతీ సర్పంచిగా అత్యధిక మేజార్టీతో గెలవాలని వారు ఆశీర్వదించారు. నిరంతరం పేద ప్రజలకు, సేవలు అందేలా కృషి చేస్తున్నారు. తను సంపాదించిన సంపదలో కొంత పేద ప్రజలకి ఆదుకుంటాడని కార్యకర్తలు గుర్తు చేశారు. ఇలాంటి నాయకులు ప్రజాసేవలో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిచ్చా నాయక్, మస్కు రమేష్, వెంకట్ రెడ్డి, బిక్షపతి గౌడ్, జయరాజ్, జయ ప్రకాష్, విలేకరులు వివిధ పార్టీ నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## మారగోని రాములు గౌడ్ తనయుడి వివాహ వేడుకల్లో నాయకలు



మంచాల -నేటి ప్రభాత సూర్య, (ఆగస్టు 13)
మంచాల మండలం రంగా పూర్ లక్ష్మీనరసింహ్మా ఫంక్షన్ హాల్లో జరిగిన ఆరుట్ల గ్రామానికి చెందిన మారగోని రాములు గౌడ్ కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు మారగోని కాటం గౌడ్ -కల్పనను ఆశీర్వదించిన మంచాల వ్యవసాయ సహకారసం ఘం చైర్మన్, వెదిరే హన్మంత్ రెడ్డి, ఆరుట్ల మాజీ సర్పంచ్ సుం కరి పాండరి నాథ్ గౌడ్, బీసీ సాధన సమితి మాస్ రా ష్ట్ర కార్యదర్శి గడ్డం నరసింహ గౌడ్, బీసీ సాధన సమితి సభ్యుడు మారగోని సత్యనారాయణ గౌడ్, ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొర్ర మోతీరా%శీ% నాయక్, పాండల యాదయ్యగౌడ్, మాధగోని,జంగయ్య గౌడ్, చెరుకు సత్యనారాయణ గౌడ్, మారగోని మాసయ్య గౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును పరిశీలించిన ఏసీపీ రాజు



ఇబ్రహీంపట్నం, నేటిప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జ్ (ఆగస్టు 13)
72 గంటల భారీ వర్షాల సూచనల దృశ్య ఈ రోజు ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ లు నాగరాజు, రామ కృష్ణ, తెలంగాణ స్పెషల్ పోలీస్ వారు ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును పరిశీలించి, అక్కడి మత్స కారులకు పలు సూచనలు చేస్తూ, బారి వర్షాల దృశ రాబోవు 72 గంటలు ఎవరు కూడా చాపలు పట్టడానికి చెరువులోకి వెళ్ళకూడదని సూచించడం జరిగింది. అలాగే ప్రజలందరూ వర్షాలతో అప్రమతం గా ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు వారు 24 అందుబాటులో ఉంటారని, ఎటువంటి విపత్తు వొచ్చినా సహాయ సహకారాలు అందించడానికి పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది అని తెలిచేయడం జరిగింది.

## నర్సాపూర్ రహదారికి నూతన వంతెన ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి వినతి

మంచిర్యాల, ఆగస్టు 13 నేటి ప్రభాత సూర్య,
తాండూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ రహదారిపై కొత్త వంతెన నిర్మించాలని కలెక్టర్‌కి గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రాన్ని తుడుం దెబ్బ తాండూర్ మండల అధ్యక్షుడు బాపు రావు నేతృత్వంలో సమర్పించారు. ఈ సందర్భంగా బాపు రావు మాట్లాడుతూ, నర్సాపూర్ రహదారిపై ఉన్న కల్వర్టు సుమారు 30-32 సంవత్సరాల క్రితం నిర్మించబడిందని, మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా అది దెబ్బతిని, దాని పై నుంచి వర్షపు వరద ప్రవహించి వాగును తలపిస్తోందని తెలిపారు. వర్షాకాలంలో నర్సాపూర్ గ్రామ పంచాయతీలోని 13 గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్కూల్ విద్యార్థులు, అత్యవసర సరఫరాలు, ఆరోగ్య సేవలు అందక ఇబ్బందులు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడు-నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వ అధికారులు మరియు సింగరేణి సంస్థను పలుమార్లు కోరినా సమస్య పరిష్కారం కాలేదని ఆయన విమర్శించారు. బుధవారం ఉదయం చోటుచేసుకున్న ఘటనను వివరించిన ఆయన, 9 నెలల గర్భిణి ప్రసవ వేదనతో ఉండగా రాత్రి కురిసిన వర్షం కారణంగా అంబులెన్స్ గ్రామంలోకి రాలేకపోయిందని చెప్పారు. అంబులెన్స్ తిరిగి వెళ్ళిపోవడంతో, ఉదయం గ్రామస్తులు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ మరియు పోలీసు బృందం సహకారంతో గర్భిణిని ఆటోలో కల్వర్టు వరకు తీసుకువెళ్లి, అక్కడినుంచి స్ట్రెచర్ పై మోసుకుంటూ వాగు దాటి అంబులెన్స్ వరకు చేర్చినట్లు వివరించారు.
"ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజన గ్రామాల పరిస్థితి మారడం లేదు" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ, తక్షణమే నూతన వంతెన నిర్మించి ప్రజల కష్టాలను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బొక్కలగుట్ట వద్ద రోడ్డు ప్రమాదం - యువకుడు మృతి





**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య ఆగస్టు 13:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని బొక్కలగుట్ట వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు.పోలీసుల సమాచారం ప్రకారం, మందమర్రి గాంధీనగర్‌కు చెందిన సాయి వెంకటేష్ (27) మాదిగ, సింగరేణి ఆర్‌ఎకే%-%7 మైన్ ఉద్యోగి. ఆగస్టు 12న సాయంత్రం..టీజీ 19 బెటర్ 0214 నెంబర్ గల తన మోటార్‌సైకిల్‌పై పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్లి, పని పూర్తిచేసుకుని అదే రోజు రాత్రి స్వగ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యాడు. రాత్రి సుమారు 9:15 గంటల సమయంలో బొక్కలగుట్ట సమీపంలోని గాంధారి మైసమ్మ దేవాలయం వద్దకు చేరుకున్నాడు.అప్పట్లో రోడ్డుపై టీజీ 18%ు-%1989 నెంబర్ గల లారీని డ్రైవర్ ఎలాంటి సూచిక దీపాలు (ఇండికేటర్ లైట్స్) వేయకుండా నిర్లక్ష్యంగా ఆపి ఉంచడంతో, సాయి వెంకటేష్ బైక్ ఆ లారీ వెనుకభాగాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతను తీవ్రగాయాలపాలయ్యాడు. సహాయక సిబ్బంది వెంటనే అతన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. ఈ ఘటనపై మృతుడి బావ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి



**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:**
బారీ వర్షాల దృష్యా రానున్న 72 గంటల పా టు వాతావరణ శాఖ హెచ్చరి క జారీ చేసిందని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి తెలిపా రు.
బుధవారం పలు వార్డుల్లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మున్సిపల్ లోతట్టు ప్రాంతాలలో నివా సం ఉండే ప్రజలు సురక్షిత ప్రాం తాలకు చేరుకోవాలని అత్యవ సరం అయితే తప్ప ఇల్లలో నుండి బయటకు రావద్దని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను పరిశీలించి, అందులో నివాసం ఉంటున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.ప్రమాద కార ణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు చేరాలని అన్నారు. అధికారులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9848574132కు అత్యవసర సమయంలో సహాయం కోసం సంప్రదించాలన్నారు.

## ఉపాధి కూలీ సొమ్ములు వెంటనే చెల్లించాలి

### ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో ధర్నా



**నేటి ప్రభాత సూర్య**
: ఉపాధి కూలి సొమ్ములు వెంటనే చెల్లించాలని సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధ వారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం )మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ 18 పంచాయితీలకు చెందిన 4000 కుటుం బాలు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేశారన్నారు. వారు పనులు చేసి నాలుగు వారాల నుండి పదివారాలైన ఇంతవరకు కూలి సొమ్ములు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీకి రూ 15 లక్షల నుండి రూ 20 లక్షల సొమ్ములు రూ. రెండున్నర కోట్లపైనే కూలీలకు సొమ్ములు చెల్లించాల్సి ఉందన్నారు. ఎర్రటి ఎండలో కనీస వసతి సౌకర్యాలు లేకుండా కూలీ పనులు చేస్తే పదివారాలైన కూలి సొమ్ములు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో కూలి సొమ్ములు రాక కూలీల కుటుంబాలు పోషణ సైతం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కూలిసములు చెల్లించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. పది రోజుల్లో ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన కూలి సొమ్ములు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని సూపర్డెంట్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్ల నరసింహ చారి, కంతి వెంకయ్య, ఉపాధి కూలీలు పండా శీను, నిర్మల, రజిత, సుస్మిత,కౌసల్య, ఇర్ప సమ్మక్క, కుర్సం పూర్ణ, ఇరుప వీరమ్మ, కురుసం మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చేందుకు 'అమ్మ ఆదర్శం' యువత కృషి



**మంచిర్యాల, జిల్లా. నేటి ప్రభాతా సూర్య ఆగస్టు 13 :**
బూరుదగూడెం లక్ష్మి భవాని గార్డెన్‌లో నిర్వహించిన ఒక వివాహ విందు కార్యక్రమంలో, అలాగే అండుగులపేట సాయి మిత్ర గార్డెన్‌లో జరిగిన మరొక కార్యక్రమంలో మిగిలిన ఆహారాన్ని పేదలకు పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని 'అమ్మ ఆదర్శం' యువత సభ్యులు కొనగంటి నరేందర్, గయాజ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆహార వృథాను అరికట్టి, ఆకలితో బాధపడుతున్న వారికి తిండి అందించడం తమ ముఖ్య లక్ష్యమని వారు తెలిపారు."ఎక్కడైనా ఆహార పదార్థాలు మిగిలి ఉంటే మాకు సమాచారం అందించండి. ఆకలితో ఎవ్వరూ నిద్రపోకుండా ఉండటమే మా సంకల్పం" అని 'అమ్మ ఆదర్శం' యువత వ్యవస్థాపక అధ్యక్షుడు బందారి రవికుమార్ అన్నారు.ఆహార పదార్థాలు మిగిలిన చోట్ల నుండి సేకరించి, నిరుపేదలకు అందించే ఈ సేవా కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని ఆయన చెప్పారు.

## బంజారా భవన్ భూమిని సర్వే చేసి హద్దులు కేటాయించాలని గిరిజన సంఘాల వినతి



**షాద్‌నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 13):**
ప్రభుత్వంచే కేటాయించబడిన "బంజారా భవన్" భూమిని ఆక్రమణల నుండి రక్షించడంతో పాటు హద్దు బందులు కేటాయించాలంటూ తెలంగాణ గిరిజన సంఘం లంబడా కుల పోరాట సమితి నాయకులు షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయ సూపరింటెండెంట్ జ్యోతి కి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శీను నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ తదితరులు మాట్లాడుతూ.. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూక్‌నగర్ మండల పరిధిలోని గుండ్లకుంట గ్రామ రెవెన్యూ శివారులో, సర్వే నంబర్ 12/పి లోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని, 03-08-2023న జారీ చేసిన జీవోఇచ్చరు. నం. యన్ ఐ టి నేంబర్ 176/2023-24 ద్వారా బంజారా భవన్ నిర్మాణం కోసం కేటాయించినట్లు తెలిపారు.
అదేవిధంగా, నిర్మాణం కోసం ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల నిధులను అంచనా వేసి కేటాయించినప్పటికీ, ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ఆ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు.అందువల్ల, ఆ భూమిని కబ్జా నుంచి వెంటనే రక్షించి, బంజారా భవన్ నిర్మాణానికి అనుగుణంగా హద్దు బందులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో, గిరిజనులందరినీ ఏకం చేసి, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: బుద్ధుల జంగయ్య



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్యజోన్ ఇంచార్జ్ (ఆగస్టు 13):**
100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం మహారాజ గార్డెన్ లో ఈ నెల 19 నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి జయప్రదం చేయాలని మహాసభలకు సంబంధించిన గొడ పత్రికను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధుల జంగయ్య సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి భాగాళ నరసింహ రామచంద్రాపూర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా బుద్ధుల జంగయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్రలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నాడు స్వతంత్ర పోరాటం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు ఎన్నో విరియోచితమైన పోరాటాలను నడిపి విజయం సాధించిన మహోన్నత చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని ఆయన కొనియాడారు. ఇలాంటి చరిత్ర కలిగిన పార్టీ భారత భూమండలంలో అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పనిచేస్తున్న ఎంతోమంది కార్యకర్తలు కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజల పక్షాన బడుగు జీవుల పక్షాన పోరాటాలు నడిపి వారికి ఎన్ను దన్నుగా నిలుస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలియజేశారు. ఈ మహాసభలు నాలుగు రోజులపాటు జరుగుతాయి ఈ మహాసభలకు జాతీయ నాయకుల తో పాటు 1000 మంది ప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులపాటు మహాసభకు వస్తారని మొదటి రోజు వేలాది మందితో ప్రదర్శన ఉంటుందని కావున కోదుర్గు మండలం నుంచి కూడా పెద్ద ఎత్తున మహాసభకు హాజరై జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే వెంకటయ్య జి చంద్రయ్య కే బాలరాజ్ జి శంకరయ్య ఎం రమేష్ రాములు తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి




**తుర్కయంజాల్ -నేటి ప్రబాత సూర్య:**
ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలనిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోసుపల్లి ప్రతాప్‌అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా తుర్కయంజాల్ సాగర్ హైవే వద్ద దేశభక్తిని చాటే విధంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హార్ ఘర్ తిరంగా ర్యాలీ 79 మీటర్ల తిరంగా జండాతో భారీఎత్తున వివిధ పాఠశాలల విద్యార్థులు నాయకులతో ర్యాలీ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ పాల్గొని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం అనేకమంది మహానుభావులు ప్రాణాలను త్యాగం చేశారని గుర్తు చేశారు."హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇల్లు జాతీయ పతాకంతో అలంకరించబడితే,



అది దేశభక్తి ఉత్సాహాన్ని మరింత పెంచుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త రాం రెడ్డి, బచ్చిగళ్ళ రమేష్, పాపయ్య గౌడ్, నరసింహ గౌడ్, నోముల కార్తీక్ గౌడ్, కందాల బల్దేవ్ రెడ్డి, గంట ప్రభాకర్ రెడ్డి, కరాడి అనిల్ కుమార్, పలుస శ్రవణ్ గౌడ్, అర్జున్ గౌడ్, నక్క రవీందర్, సంజీవ్ రెడ్డి, మాడుగుల బాలకృష్ణ, సురేష్, కృష్ణ, దాసు, దార వెంకటేష్, విశాల్, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**నేటి ప్రభాత సూర్య**
మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా వుండాలని ఎస్ఐ శ్రీనివాసులు సూచించారు. బుధవారం మండల కేంద్రమైన సుండుపల్లె లోని ఎం కె ఆర్ జూనియర్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వలన కలిగే ప్రమాదాలపై అవ గాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వలన అనా రోగ్యాల బారిన పడడమే కాకుండా వివిధ రకాల చెడు వ్యసనాలకు బానిసలవుతారని పేర్కొ న్నారు. మాదక ద్రవ్యాల నిరోధక భారత్‌కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ



**నేటి ప్రభాత సూర్య**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప వైద్య కేం ద్రాలలో రెండు రోజులు బుధవారం, శనివారం వైద్య సిబ్బం ది గర్భిణీ స్త్రీలకు పిల్లలకు నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం జిల్లా వ్యాధి నిరోధకటికాల అధికారి డా. ఉమామహేశ్వర్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేప ట్టారు. తిమ్మాపురం, నల్లబల్లె గ్రామాలలో సిబ్బంది చేపట్టిన టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. టీకాలు నిర్వహించే కేంద్రాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మాతా శిశు సంరక్షణ కార్డు లను పరిశీలించి బిడ్డ పుట్టిన వెంటనే మాతా శిశుసంరక్షణ కార్డు లో పూర్తి సమాచారం నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కమ్యూనిటీ వైద్యాధికారి మునిరెడ్డి, వైద్య అధికారిని కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి పంట పొలాల్లో వర్షపు నీరు



**నేటి ప్రభాత సూర్య**
రెండు రోజుల నుండి వర్షం పడటంతో రైతులు ఆనం దంగా ఉన్నారు.చాలా రోజుల తర్వాత ఎక్కువ వర్షపాతం నమోదుకావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈపాటికే పొలాలకు ఇత్తనం వేసి వర్షం కోసం ఎదురు చూ స్తున్నాం అని ఇప్పుడు వర్షం పడటం తో ఈసారి దిగుబడి బాగా వస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు వర్షం ఇంకా పడుతూ ఉంటే ప్రజలు జాగ్రత్త గా ఉండాలని అలాగే వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ స్తంభాలు వయర్లు పట్టుకోకూడదని, అవసరముంటే తప్ప బయటికి రావద్దని అధికారులు తెలిపారు.

## ఝురికోన ప్రాజెక్టులోకి వర్షపునీరు



**నేటి ప్రభాత సూర్య**
ఝురికోన ప్రాజెక్టులోకి రోజురోజుకు నీటి ప్రవాహం పెరుగుతొంది.కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజె క్టులోకి నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాల వలన వర్షపు నీరు బహుదా నది ద్వారా ప్రాజెక్టు వైపు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో పాటు కలకడ మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వంకల ద్వారా వర్షపు నీరు కలకడ సమీపంలోని సత్యవతి నదిలోకి చేరి ఝురి వద్ద బహుదా నదిలో కలిసి ప్రాజెక్టులోకి ప్రవహి స్తున్నాయి. రెండు రోజులక్రితం ఎగువ ప్రాంతాలలో ఎక్కు వగా వర్షం పడడంతో కొన్నిచోట్ల చిన్న చిన్న కుంటలు నిండి అలుగులు ప్రవహించిన వర్షపు నీరు బహుదా నది ద్వారా ఝురి కోన ప్రాజెక్టు నీటిలో కలుస్తున్నాయి.దీంతో ప్రాజెక్టులో నీటి మట్టం పెరుగుతోంది.

